క్లుప్తంగా

స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



పూజలు చేస్తున్న స్వర్ణకారులు

సిరికొండ: కార్పొరేట్ కంపెనీలతో స్వర్ణకారులకు పని లేకుండా పోతుందని, ప్రభుత్వం స్వర్ణకారులను ఆదుకోవాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జిల్లా స్వర్ణకార సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. వీరి కులదైవం వీరబ్రహ్మేంద్ర స్వామి చిత్రపటానికి స్వర్ణకారులు పూజలు చేశారు. ఈసందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతు స్వర్ణకారులు తగిన పని లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, అనిల్, శ్రీనివాస్, నరసింహచారి, రాజేష్, హరిప్రసాద్, అశోక్, హన్మండ్లు, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆదివారం కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని అయ్యప్పను కోరుకున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట ప్రముఖ సామాజిక వేత్త మంచాల జ్ఞానేందర్, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు ఉన్నారు.

రేపు విద్యుత్ భవన్ వద్ద వంటావార్పు



నిజామాబాద్ సిటీ: నగరంలోని విద్యుత్ భవన్ వద్ద మంగళవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు నూర్జహాన్ కోరారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని, ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరుతూ టీవీఏసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించే ఈవంటా-వార్పు కార్యక్రమంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ జాదవ్, మురళి, ప్రభాకర్, సాయిబాబా, వేణు, థామస్ పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకెళ్లి ఉద్యోగం సాధించాలి

మాక్లూర్: ఎంబీఏ పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థులు లక్ష్యంతో ముందుకుసాగి ఉద్యోగం సాధించాలని విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని దాస్‌నగర్ వద్దగల వీఆర్‌ఈసీలో జరిగిన ఎంబీఏ విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంకిత భావంతో ముందుకు సాగిన ప్రతి విద్యార్థికి విజయం చేకూరుతుందన్నారు. అనంతరం వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు ఆటపాటలతో గడిపారు. ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌కుమార్, గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,600	వెండి(కిలో)	1,17,000
22 క్యారెట్స్	91,020	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	140
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	25	50
చిక్కుడుకాయ	80	120	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	70
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	70
పుదీనా	60	90	గోరుచిక్కుడు	50	80
క్యాప్సికం	50	90			

-సుభాష్‌నగర్

ఐదు కిలోమీటర్లు ..పది మలుపులు

- ప్రమాదకరంగా నల్లవెల్లి-కేకే తండా రోడ్డు
- కానరాని ప్రమాద సూచికలు, హెచ్చరిక బోర్డులు
- మరమ్మతులకు నిధులు మంజూరైనా.. పనులు ప్రారంభించడంలో జాప్యం
- వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



కేకే తండా వద్ద ప్రమాదకరమైన మలుపులు



ఇందల్వాయి : మండలంలోని నల్లవెల్లి-కేకే తండా రోడ్డు ఐదు కిలోమీటర్ల మేర పరిధిలో పది ప్రమాదకరమైన మూలమలుపున్నాయి. రోడ్డు వెంబడి ఎలాంటి హెచ్చరిక బోర్డులు, ప్రమాద సూచికలు లేకపోవడంతో స్థానికులతో పాటు కొత్తగా వచ్చిపోయేవారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఈరోడ్డు మరమ్మతులకు రూ. కోటి ముప్పై లక్షలు మంజూరయ్యాయి.కాగా, పనులు ప్రారంభించడంలో జాప్యం నెలకొంది. వర్షాలు కురిసినప్పుడు ఈరోడ్డు గుండా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

దట్టమైన పొదలు..

మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు ఏమాత్రం కనబడకుండా దట్టంగా చెట్లు,పొదలు పెరిగి వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రోడ్డుకు సమీపంలోనే అటవీ ప్రాంతం ఉండటంతో రాత్రి వేళల్లో అడవి పందులు రోడ్డుపై సంచరిస్తున్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మలుపుల వద్ద చెట్ల పొదలను తొలగించి రోడ్డు వెంబడి కందకాలు కానీ కంచెలు కానీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

20 ఏళ్ల క్రితం వేసిన సీసీ రోడ్డు.. గుంతలమయంగా

ఈరోడ్డు మార్గంలో వెంగల్‌పాడ్ నుంచి పాటితండా వరకు ఉన్న సీసీ రోడ్డు ఇరవై ఏళ్ల క్రితం నిర్మించారు. అరకిలోమీటరు మేర ఉన్న ఈరోడ్డు ప్రస్తుతం గుంతలమయంగా మారింది.ఈరోడ్డు గుండా వెళ్లే వాహనాలు పాడవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. వెంటనే నూతన రోడ్డు వేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రయాణికుల భద్రతకు చర్యలు చేపట్టాలి



రేషన్, పోస్ట్ ఆఫీస్, బ్యాంకు తదితర అవసరాల నిమిత్తం గ్రామస్తులు నిత్యం కే.కే తండా నుంచి నల్లవెల్లికి రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు మొత్తం ప్రమాదకర మలుపులతో ఉంది. మలుపులు వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, మలుపుల వద్ద చెట్లు పొదలను తొలగించాలి. పాటి తండా వద్ద పూర్తిగా చెడిపోయిన సీసీ రోడ్డు నూతనంగా నిర్మించాలి.

-నీల్‌సింగ్ కే.కే తండా

వర్షాకాలం ముగియగానే పనులు ప్రారంభిస్తాం

వెంగల్‌పాడ్ నుంచి కే.కే తండా మీదుగా నల్లవెల్లి వరకు ఆరు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు అయ్యాయి. వర్షాకాలం ముగియగానే పనులు ప్రారంభిస్తాం. మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా చెట్లను తొలగించి, ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తాం.

– కిరణ్, పంచాయతీరాజ్ ఏఈ, ఇందల్వాయి

వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



దాతలను సన్మానించిన గ్రామ కమిటీ సభ్యులు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ భూనీల సమేత బంగారు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని పడకల్ వాస్తవ్యుడు, ప్రముఖ వ్యాపారవేత్త గడ్డం రాధాచరణ్ రెడ్డి నివేదిత దంపతులు పేర్కొన్నారు. ఆదివారం పడకల్ వేంకటేశ్వర ఆలయం గోపురం నిర్మాణానికి రాధా చరణ్ రెడ్డి దంపతులు రూ. 10 లక్షలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వసతి గృహానికి రూ.25 లక్షలు విరాళంగా ఇచ్చామన్నారు. ఆలయం ప్రాంగణంలో గార్డెనింగ్, ఇతర సౌకర్యాల కల్పనకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఆలయ, గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా తాము ముందుంటామన్నారు. ఈ సందర్భంగా రాధా చరణ్ రెడ్డి , నివేదిత దంపతులతో పాటు తల్లి సుశీల దేవిని , గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ రవి గౌడ్, ఉపాధ్యాయుడు అంకం నరేష్, గ్రామ కమిటీ సభ్యులు నగేష్, రాజేశ్వర్, తిరుపతి, ప్రణీత్, రవి, భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు బాలగౌడ్, అప్ప మల్లికార్జున్, వెంకగౌడ్, అయిల సీను, వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

సాహితి కిరీటి సాయిలుకు డీఈవో అభినందన



డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పని చేస్తున్న (సాహితి కిరీటి) టేకుర్ల సాయిలును డీఈవో అశోక్ కుమార్ అభినందించారు. సాయిలు రాసిన రచనలు, అంతరంగ మదన శతకం, శ్రీరామ శతకం, ఆత్మ పరిశోధన శతకం, గజల్స్, 300పైగా కవితలు కలిపి తయారు చేసిన పుస్తకాన్ని డీఈవో ఆవిష్కరించారు. డొంకేశ్వర్ జెడ్పీ స్కూల్‌లో తెలుగులో 8మందికి నూటికి నూరు మార్కులు రావడం గొప్ప విషయమన్నారు. టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, ప్రవీణ్ ఉన్నారు.

23న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి



నిజామాబాద్ అర్బన్ : ఈనెల 23న చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ధర్నా చౌక్ నుంచి గాంధీ చౌక్ మీదుగా ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రయివేటు పాఠశాల, కళాశాలలో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నారు.

ప్రత్యేక రైలు ఆర్మూర్ స్టేషన్‌లో ఆగేలా చూడాలి

ఆర్మూర్‌టౌన్: నాందేడ్ నుంచి తిరుపతి వెళ్లే ప్రత్యేక (స్పెషల్) రైలును ఆర్మూర్ స్టేషన్ లో ఆగేలా చూడాలని, అలాగే శాశ్వతంగా నడిచేలా చేయాలని పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోలా వెంకటేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆగస్టులో ప్రారంభం కానున్న ప్రత్యేక రైలు ప్రతి శనివారం నాందేడ్ నుంచి బయలు దేరి నిజామాబాద్, జగిత్యాల్, వరంగల్ మీదుగా తిరుపతికి వెళ్తుంది. పార్లమెంట్ సమావేశాల్లో కాని, రైల్వే మంత్రిని ఎంపీలు సురేష్ రెడ్డి , ధర్మపురి అర్వింద్‌లు కలిసి ఆర్మూర్‌లో ఆగేలా చూడాలని కోరారు. దీంతో ఆర్మూర్, బాల్కొండ, నిర్మల్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల ప్రజలు తిరుపతి వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది.

భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ



మోపాల్‌లో పూజలు చేస్తున్న భక్తులు



పోలేరమ్మ ఆలయంలో భక్తుల సందడి



నగరంలోని పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు



ధర్మారం(బి) లో పూజలందుకున్న పోలేరమ్మ

నిజామాబాద్ రూరల్/నిజామాబాద్ సిటీ/డిచ్‌పల్లి : నగరంలో బోనాల పండుగ సందడి నెలకొంది. ఆషాఢ మాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు ఉదయం నుంచి పోచమ్మ ఆలయానికి మొక్కలు తీర్చుకోవడానికి బారులు తీరారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. నగరంలోని ఎల్లమ్మ గుట్ట వద్ద గల ఎల్లమ్మ ఆలయంలో, కోటగల్లి మైసమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించారు. కోటగల్లిలో బోనాల పండుగ అంత రెడ్డి లతా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, గంగపుత్రుల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. చంద్రనగర్‌లో పుట్టమైసమ్మ దేవాలయంలో మహిళలు పుట్టమైసమ్మకు బోనాలను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. నగరంలోని సిర్నాపల్లిగడిలోని పట్టణ గాండ్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు. బోనం తలమీద పెట్టుకుని అమ్మవారికి బోనం సమర్పించారు. కోటగల్లిలోని కోటమైసమ్మ ఆలయం వద్ద జరిగిన బోనాల పండుగలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్ పాల్గొన్నారు. పాతగంజ్‌లోని కుర్మ సంఘం ఆధ్వర్యంలో, నాగారంలోని బహుజన కాలనీలో బోనాల పండుగను జరుపుకున్నారు. కేశ వేణు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులు ఊరేగింపుగా వెళ్లి మొక్కుకున్నారు. వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు సుఖశాంతులతో ఉండాలని కేశ వేణు అమ్మవారిని మొక్కుకున్నారు. బోనాల ఉత్సవాల్లో పోతరాజులు విన్యాసాలు, కళాకారుల ఆటపాటలు అలరించాయి. డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలో ఆదివారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ జాతర నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు భానుక లింగం, అధ్యక్షులు కుందెన సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పురం శెట్టి నంద, క్యాషియర్ చిరంజీవి తదితరులున్నారు.



వినాయక్‌నగర్‌లోని శ్రీచైతన్యబ్రాంచ్-2లో ...



గాంధీగంజ్ రిటైల్ కూరగాయల వర్తకుల సంఘం ఆధ్వర్యంలో ..



ధర్మారం(బి) గ్రామంలో బోనాలతో ఊరేగింపు



నగరంలోని బోయిగల్లీ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ..

సాగుకు కష్టకాలం!

- బాగేపల్లిలో అలీసాగర్ ఎత్తిపోతల ప్రధాన కాలువ నుంచి పైపులైన్ వేయాలని 12 ఏళ్లుగా కోరుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న సన్న, చిన్నకారు రైతులు



బాగేపల్లిలో చెరువు ఆయకట్టు కింద ఎండిన నారు

రెంజల్(బోధన్): మండలంలోని బాగేపల్లి గ్రామానికి చెందిన సన్న, చిన్నకారు రైతులు పంటలసాగుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజాంసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతానికి సాగు నీరందించేందుకు 2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అలీసాగర్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఎత్తిపోతల పథకం రెండవ పంప్‌హౌస్ బాగేపల్లి గ్రామంలో నిర్మించారు. అలీసాగర్ ఎత్తిపోతల ప్రధాన కాలువ నుంచి 600 మీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేసి గ్రామంలోని చెరువుకు నీరందిస్తే ఆయకట్టు కింద పంటలు సాగువుతాయని రైతులు 12 ఏళ్లుగా పాలకులతో మొరపెట్టుకుంటున్నారు. సమస్యకు పరిష్కారం లభించడంలేదు.

ఎండుతున్న నారుమడులు..

చెరువు కింద సుమారు 200 ఎకరాలు వరకు ఆయకట్టు ఉండగా కొందరు రైతులు బోర్లు తవ్వుకుని పంటలు సాగు చేసుకుంటున్నారు. మరి కొందరు రైతులు పక్క వారి బోర్ల సహాయంతో సాగు చేసుకుంటుండగా సుమారు 30 ఎకరాలకు చెందిన సన్న, చిన్నకారు రైతులు మాత్రం చెరువు నీటి పై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. కాలం కరుణిస్తుందన్న నమ్మకంతో ఈ సీజన్‌లో నారుమడులు వేసుకున్నారు. వరుణుడి జాడ లేకపోవడంతో నారుమడులను కాపాడుకునేందుకు చుట్టూ పక్కల రైతుల బోర్ల నుంచి బకెట్లలో నీళ్ల తీసుకొచ్చి రెండు రోజులుగా చల్లుతున్నారు.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం

సమస్యను ఇటీవలే ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. ఆయన ఆదేశాల మేరకు అధికారులు వచ్చి అంచనాలు తయారు చేశారు. 10 హెచ్‌పీ మోటారు, ట్రాన్స్‌ఫార్మర్‌లకు రూ. 15 లక్షల వరకు ఖర్చవుతాయని అధికారులు పేర్కొన్నారు.

– సురేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్, బాగేపల్లి

ఏఐబీఎస్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు

సిరికొండ: మండల కేంద్రంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పీర్‌సింగ్, మోతీసింగ్, మండలాధ్యక్షుడు చందర్, కార్యదర్శి రవినాయక్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంచంద్రనాయక్, ప్రధాన కార్యదర్శి నరహరి తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

డొంకేశ్వర్(ఆర్మూర్): ఆపదలో మెరుగైన వైద్యం చేయించుకోలేని బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిసెరం భూమేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం దత్తాపూర్ గ్రామంలో పలువురికి చెక్కులు పంపిణీ చేశారు. జంగాల అనితకు రూ.25వేలు, లక్ష్మీనారాయణకు రూ.60వేలు, మంతెన పద్మకు రూ.40వేలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చిన్న భూమన్న, నాగరాజు, సుంకరి రాజు, స్రవంతి, వంశీ ఉన్నారు.

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బామని సాయన్న రూ.30 వేలు, అన్నగౌడ్ సుశీల రూ. 54 వేలు, బ్యాగారి పుష్ప రూ. 27 వేలు, తోట పద్మ కు రూ. 14 వేలు మంజూరు కావడంతో నాయకులు అందించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు హరీష్ పాల్గొన్నారు.

అయ్యప్పమాలధారుల జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఇంజినీర్ గంగాధర్



నిజామాబాద్ రూరల్ : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో తమిళనాడులోని తిరువన్నామలైలో ఆదివారం అయ్యప్పమాలధారుల జాతీయ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అయ్యప్పమాలధారుల జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇంజినీర్ గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్, ప్రధాన కార్యదర్శి తిరుమలరావులకు గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.